




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 19 నవంబర్ 2025


## బైపాస్ రోడ్డులో కబ్జాల పర్వం......

# మొద్దు నిద్రలో అధికారులు



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణ బైపాస్ రోడ్డులో అక్రమ కబ్జాలు బారిన పడుతున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ఈ నిర్మాణాలపై అధికారులు నిశ్శబ్దంగా వ్యవహరిస్తుండటం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేగిస్తోంది. రోడ్డు విస్తరణ కోసం ఎన్నిసార్లు విన్నవించినా%ొ% సంబంధిత శాఖలు చర్యలు తీసుకోకపోవడం వల్ల కబ్జాదారులు మరింత పెచ్చరిల్లుతున్నారని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.బైపాస్ రోడ్డు వెడల్పు అవసరం అత్యవసరమని ప్రజలు చెబుతున్నారు. ఖాళీ స్థలాలు కనిపించగానే కొత్తగా డబ్బాలు, గోడలు, షెడ్లు వేగంగా నిర్మించబడుతున్నాయి. కొందరు అయితే భారీ కడిలు వేసి ప్రైవేట్ స్వంతమని ప్రకటించుకునేంత దారుణంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కబ్జాలకు రాజకీయ అండదండలే కారణమని స్థానికుల ఆరోపణ. అధికారుల నిర్లక్ష్యం, నేతల మద్దతు కలగలిసి అక్రమ కట్టడాలకు రెక్కలొస్తున్నాయని

మిగతా 2 లో..

## మొదలైన స్థానిక సంస్థల

# ఎన్నికల సందడి

- ఎన్నికల వాతావరణం తెరపైకి
- రాష్ట్రంలో డిసెంబర్ తొలి వారం తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు
- పార్టీ పరంగా 42% బిసి రిజర్వేషన్‌తో
- సర్పంచ్ పోటీకి కొత్త ఉత్సాహం
- పరిశ్రమల ఏర్పాటు, ట్రిబుల్ ఆర్ రోడ్లతో
- కొండాపూర్‌లో అభివృద్ధి వడివడిగా
- 26 గ్రామాల్లో రాజకీయ సందడి
- ఆశావాదుల ఇంటింటి పర్యటనలు ప్రారంభం




2 లో..

## ధర స్థిరత్వం.......

# కేంద్ర బ్యాంకు బాధ్యత

### గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆతిథ్య ఉపన్యాసంలో ఆర్బీఐ పూర్వ గవర్నర్ డాక్టర్ దువ్వూరి



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత (మనదేశంలో ఆర్బీఐ) అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదులో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'సమస్యలను పరిష్కరించడం: కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు' అనే రెండు అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ, సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం అవసరమన్నారు.



మిగతా 2 లో..

## చదువు నేర్చుకోవాలంటే మూడు కిలోమీటర్ల

# నడక తప్పదు.....

- చదువుకోవాలని తపన ఉన్న రవాణా సౌకర్యం లేదు.....
- పాఠశాలకు వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు నడిసి వెళ్లాల్సిందే....
- ప్రభుత్వ సహకారాల కోసం విద్యార్థినిల ఎదురుచూపు....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

చదువు నేర్చుకోవడానికి వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు కాలినడకన నడవాల్సిన పరిస్థితులు విద్యార్థులకు ఏర్పడిన సంఘటన దూల్మిట్ట మండలం లోని కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాబ్లా నాయక్ తండాకు చెందిన సంధ్యారాణి



మిగతా 2 లో..

# మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల సందడి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న నేపధ్యంలో డిసెంబర్ 9న ప్రజాపాలన సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రభుత్వం రెండు సంవత్సరాల అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు ప్రారంభించడంతో మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల చర్చ మొదలైంది. క్యాబినేట్ నిర్ణయాల తరువాత డిసెంబర్ మొదటి వారం తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం వ్యూహరచన చేస్తున్నట్లు భావిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలపై 42 శాతం బీసీ రిజర్వేషన్ పార్టీ తరపున అమలు చేయాలనే నిర్ణయం గ్రామాల్లో మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. కొండాపూర్ మండల పరిధిలోని మొత్తం 26 గ్రామపంచాయతీల్లో ఇప్పటికే రాజకీయ జోరందుకుంది. గ్రామాల లో రాజకీయ చర్చలతో . మల్కాపూర్ పెద్ద చెరువు చుట్టూ ఉన్న గ్రామాల ప్రాధాన్యం, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలు స్థానిక నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని తెచ్చాయి. తోగర్‌పల్లి అలియాబాద్ శివారులో త్వరలో పరిశ్రమలు స్థాపనకు ి ద్ధమవుతున్నాయని సమాచారం.

గిర్మాపూర్‌శివన్నగూడెం వరకు త్రిబుల్ ఆర్ రోడ్ ఏర్పాటుకు చర్యలు వేగవంతమయ్యాయి. మారేపల్లి, సైదాపూర్, మాచేపల్లి, గంగారం, మహ్మదాపూర్, కోనాపూర్, మునిదేవునిపల్లి, మన్నాన్పల్లి శివారు ప్రాంతాల్లో భారీ రియల్‌ఎస్టేట్ వెంచర్లు ఇప్పటికే తెరపైకి వచ్చాయి. మరికొన్ని వెంచర్లు కూడా ఏర్పాటులో ఉన్నాయి. మండల పరిధిలోని అసైన్డ్ భూములను టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం పరిశ్రమల కోసం కొనుగోలు చేయడం, మల్లేపల్లి గుంతపల్లి శివారులో ప్రైవేట్ పరిశ్రమల స్థాపనతో కొండాపూర్ మండలం పారిశ్రామికంగా వేగంగా రూపాంతరం చెందుతోంది. జిల్లా కేంద్రానికి అతిదగ్గరగా ఉండటం వల్ల భవిష్యత్‌లో కొండాపూర్ ముఖ్య అభివృద్ధి కేంద్రంగా ఎదుగుతుందనే అభిప్రాయం గ్రామస్తుల్లో, నాయకుల్లో పెరుగుతోంది. ఈ పరిణామాల మధ్య గ్రామాల్లో సర్పంచ్ పదవుల కోసం భారీ పోటీ కనిపిస్తోంది. ఆశావాదులు మళ్లీ ఇంటింటికి తిరుగుతూ తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతుండడంతో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మండలంలోని ప్రతి గ్రామంలో కనిపిస్తోంది

# చదువు నేర్చుకోవాలంటే మూడు కిలోమీటర్ల నడక తప్పదు....



(మొదటి పేజీ తరువాయి..)

తాను చదువు నేర్చుకోవడానికి బాబ్లా నాయక్ తండా నుండి కొండాపూర్ గ్రామంలోని హై స్కూల్ కి వెళ్లి చదువుకుంటుంది. తాను చదువుకోవడమే కాకుండా మరో ఇద్దరి పిల్లలకు విద్యను అందించేందుకు చదువుల తల్లిగా మారింది. బాబ్లా నాయక్ తండాకు చెందిన అజ్మీర స్వరూప-మంక్య దంపతుల చిన్న కూతురు సంధ్యారాణి తండ్రి మూడేళ్ల క్రితమే అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. తనకు ముగ్గురు కుమార్తెలు ఉండగా మూడో కూతురు సంధ్యారాణి ని కూడా విద్యా మాన్పించేందుకు ప్రయత్నించిన ఆమె పట్టుదలను చూసి చదివించేందుకు తల్లి ఒప్పుకుంది. కానీ సంధ్యారాణి పాఠశాలకు వెళ్లి చదువుకోవాలంటే కనీసం మూడు కిలోమీటర్ల బాట నడిచి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ తండా నుండి గ్రామానికి వెళ్లడానికి రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంధ్యారాణి వెళ్లడమే కాకుండా తనతోపాటు ఒకటవ తరగతి రెండవ తరగతి చదువుతున్న అజ్మీర హర్షిత, అజ్మీర శ్రీనిధి, అనే చిన్నారులను తన వెంటపెట్టుకొని బడికి వెళుతుంది. చిన్న వయసులో ఉన్న విద్యార్థులు మూడు కిలోమీటర్లు నడిచి వెళుతున్న సమయంలో చిన్న విద్యార్థులు నడవలేక ఇబ్బందులు పడుతుండడంతో చిన్నారులను సంధ్యారాణి సంకనేత్తుకొని బడికి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్ సిస్టం వల్ల బడికి ఆలస్యంగా వెళితే ఈ ముగ్గురు విద్యార్థులకు అప్సెంట్ పడుతుంది. దీంతో ఆలస్యంగా వెళ్ళిన విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం కూడా అందని పరిస్థితి నెలకొంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులను మనసులో పెట్టుకొని చేసేదేమి లేక వ్యవసాయ బావుల వద్ద నుంచి ఉన్న పిల్ల దారి నుంచి చిన్నారులను వెంటబెట్టుకొని ప్రతిరోజు పోవడానికి మూడు కిలోమీటర్లు రావడానికి మూడు కిలోమీటర్లు 6 కిలోమీటర్లు నడుస్తూ బడికి వెళ్లి వస్తున్నారు. వర్షాలు కురిస్తే ఈ దారి కూడా బడికి వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. కాలినడకన వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం అధికారులు రవాణా సౌకర్యం కల్పించి తమకు సహాయ సహకారాలు అందించాలని విద్యార్థిని సంధ్యారాణి తో పాటు తండావాసులు కోరుతున్నారు. బాబ్లా నాయక్ తండా వాసులకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కొండాపూర్ గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు మార్గం లేక తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి గుండా వెళ్లాలంటే గతంలో విష పురుగుల బారిన పడి పలువురు వ్యక్తులు మరణించినట్లు తండావాసులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వ స్పందించి తండావాసులను గుర్తించి తమకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి తమ పిల్లలు చదువుకునేందుకు వెసులుబాటు కల్పించాలని అధికారులను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# బైపాస్ రోడ్డులో కబ్జాల పర్వం.... మొద్దు నిద్రలో అధికారులు




(మొదటి పేజీ తరువాయి..)

విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డును విస్తరించకపోతే భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు బహిరంగంగా పెరుగుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని%ా% మున్సిపాలిటీ, హెచ్ఎండీఏలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "బైపాస్ రోడ్డు అభివృద్ధి ఎప్పటికి..? కబ్జాలు పూర్తిగా పెరిగిపోయిన తర్వాతా?" అని ప్రశ్నిస్తున్న ప్రజలు సంబంధిత శాఖలకు చురుకైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధర స్థిరత్వం....... కేంద్ర బ్యాంకు బాధ్యత

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికైన ప్రభుత్వాలు స్వల్పకాలిక లక్ష్యాలతో, తిరిగి ప్రజామోదం పొందే లక్ష్యంతో పనిచేస్తాయి కాబట్టి, స్వతంత్ర కేంద్ర బ్యాంకు అవసరమని ఆయన స్పష్టీకరించారు. ధర స్థిరత్వం, వృద్ధి, ఉపాధికి మద్దతు ఇవ్వడం, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం అనేవి ఆర్బీఐ ప్రధాన లక్ష్యాలని డాక్టర్ దువ్వూరి చెప్పారు. ధర స్థిరత్వాన్ని తక్కువ, స్థిరమైన ద్రవ్యోల్బణంగా నిర్వచించడం ద్వారా, ద్రవ్య విధానం, రెపో రేటు ద్రవ్యోల్బణం, వినియోగం, పెట్టుబడి, మొత్తం ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు. 'ద్రవ్యోల్బణం పేదలపై అతి పెద్ద పన్ను'గా డాక్టర్ సుబ్బారావు అభివర్ణిస్తూ, డబ్బుల (కరెన్సీ)పై విశ్వాసాన్ని కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరి వివరించారు. అధిక ద్రవ్యోల్బణం, ప్రతి ద్రవ్యోల్బణం. రెండూ ఆర్థిక పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంటూ, వడ్డీ రేట్లు, ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా ఆర్బీఐ ద్రవ్యతను ఎలా నిర్వహిస్తుందో విశదీకరించారు. ద్రవ్యోల్బణ అంచనాలు స్వీయ-సంతృప్తిగా మారగలవు కాబట్టి, కేంద్ర బ్యాంకులు వాటిని చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఆర్బీఐ కీలక విధులను డాక్టర్ సుబ్బారావు ఏకరువు పెట్టారు. కరెన్సీని ముద్రించి-పంపిణీ చేయడం, ద్రవ విధానాన్ని రూపొందించడం, (విదేశీ) మారకపు రేట్లను నిర్వహించడం, ఆర్థిక సంస్థలు, మార్కెట్లను నియంత్రించడం, చెల్లింపు-పరిష్కార వ్యవస్థలను పర్యవేక్షించడం, ప్రభుత్వాలు, బ్యాంకులకు బ్యాంకర్ గా పనిచేయడం, ఆర్థిక అభివృద్ధి ప్రోత్సహించడం, ఆర్థికాభివృద్ధి అందరి దరికి చేర్చడమని ఆయన తెలియజేశారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని గుర్తుచేసుకుంటూ, డాక్టర్ రావు ఆర్బీఐ గవర్నర్ గా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అల్లకల్లోల సమయాలలో విశ్వసనీయత, ప్రశాంతమైన నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక వ్యవస్థ యొక్క పరస్పర అనుసంధాన స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, బ్యాంకింగ్, బ్యాంకింగేతర సంస్థలను నియంత్రించడం ద్వారా ఆర్బీఐ రూపాయి క్రమబద్ధమైన కదలికను ఎలా నిర్ధారిస్తుందో, ఆర్థిక స్థిరత్వాన్ని ఎలా నిర్వహిస్తుందో డాక్టర్ దువ్వూరి విశదీకరించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలిస్తూ, విస్తృతంగా పుస్తకాధ్యయనం చేయమని వారిని ప్రోత్సహించారు. ముందుగా, జీఎస్ బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రనజీ అతిథిని స్వాగతించి, సత్కరించారు. ప్రొఫెసర్ అజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులు ఎస్. శాండిల్య అతిథిని పరిచయం చేయగా, ఆర్. ఎస్. మీనాక్షి, జి. అన్సికలు వందన సమర్పణ చేశారు.

# అధికారులు భద్రతా సూచనలు ఏర్పాటు చేయాలి...



## దుబ్బాక శాసనసభ్యులు

**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:...**

జాతీయ రహదారి 765 డి జి పనులు మధ్యంతరంగా ఆగిపోగా ప్రజలు రోడ్డు ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రాణాలు కోల్పోతున్నట్లు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ల దృష్టికి తీసుకురాగా వారు స్పందించి సంబంధిత అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఇబ్బందులు ఎదుర్కొంటునటువంటి అక్బర్ పేట భూంపల్లి మండల ప్రధాన చౌరస్తా లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతుండగా చైర్మన్ వెంకటయ్య అధికారులను సంబంధిత రోడ్డు భద్రత సూచనలు స్పీడ్ బ్రేకర్లు జీబ్రా లైన్లు తగు ఇండికేటర్లను అమర్చి ప్రజల భద్రతకు సహకరించాలని ఆదేశించారు. పోతరెడ్డి పేట గ్రామ బస్టాండ్ సమీపం...భూంపల్లి నుండి దుబ్బాక కు గల రోడ్డు ఎనగుర్తి కమాన్ వద్ద గల రోడ్డు పనులు చిట్టాపూర్ నుండి మోతె కమాన్ పనులు పోతరెడ్డి పేట చిట్టాపూర్ గ్రామాలలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలని తొలగించి పక్కన పెట్టగా చైర్మన్ వెంకటయ్య తక్షణం విగ్రహాన్ని ప్రతిష్టించాలని చైర్మన్ వెంకటయ్య అధికారులను హెచ్చరించారు. సంబంధిత ప్రయాణం ప్రాంగణాలను నిర్మించి ప్రజలకు సమకూర్చాలని ఆదేశించారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు రాష్ట్ర బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి జాతీయ రహదారి సూపర్ ఇండియన్ ఇంజనీర్ సోదాం సింగ్ డి ఇ అన్నయ్య అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్నా రెడ్డి, ఆయా గ్రామాలకు మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు ప్రయాణికులు తదితరులు ఉన్నారు.



# రేవంత్ పాలనలో రావణ కాష్టంగా మారిన తెలంగాణ..

## బి ఆర్ ఎస్ నాయకులపై అక్రమ కేసులపై మండిపడ్డ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...




**దుబ్బాక మేజర్ న్యూస్:..**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన అరాచకంగా మారిందని పోలీస్ చర్యలు రావణ కాష్టమును తలపిస్తున్నాయని దుబ్బాక శాసనసభ్యులు సిద్దిపేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. మెదక్ లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మామిళ్ల ఆంజనేయులు పై అక్రమ ఎస్సీ ఎస్టీ కేసు నమోదు పై మాజీ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం. పద్మాదేవేందర్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు.ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని మంటగల్పుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మామిళ్ల ఆంజనేయులు ఎం తప్పు చేశారని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారని ఆయన ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి హెూం మంత్రి శాఖను నిర్వహిస్తుండగా పోలీసులు కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.బి ఆర్ ఎస్ హయాంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ కొనసాగిందని అధికార ప్రతిపక్ష నాయకులకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. నేడు పోలీస్ స్టేషన్ కు వెళ్తే సీనియర్ ప్రజాప్రతినిధులకు నాయకులకు కూడా కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.అధికారం శాశ్వతం కాదని అధికారులు పద్ధతి ప్రకారం నడుచుకోవాలని ఆయన హితువు పలికారు.ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా ఆందోళన చేయడానికి వెళ్లినా పోలీసులు అరెస్టు చేస్తున్నారని మానవ హక్కులు మంటగలుపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం హాయంలో మీరు ఆందోళనలు ధర్నాలు చేయలేదా అని ఆయన ప్రశ్నించారు.సోషల్ మీడియాలో చిన్న పోస్ట్ పెడితే కూడా అక్రమ కేసులు పెడుతూ అరెస్టు చేస్తున్నారని మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెడుతున్న సోషల్ మీడియా పోస్టులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.ఈ అక్రమ కేసుల విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీ దృష్టికి తీసుకెళ్లామని లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేని పక్షంలో నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారని ఆయన హెచ్చరించారు.అక్రమ కేసులపై భయపడేది లేదని కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

# మృతుల కుటుంబీకులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక /అక్బరు పేట-భూంపల్లి మేజర్ న్యూస్:..**



మండల పరిధిలోని పోతారెడ్డి పేట గ్రామ వాస్తవ్యులు కుర్మ బాలయ్య ఇటీవలే ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మరణించగా మంగళవారం రోజున. ఎస్సిఎస్టీ చైర్మన్ వెంకటయ్య వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మనో ధైర్యాన్ని ఇచ్చారు.ఇటీవలె అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన మంద కవిత మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు మంద చంద్రసాగర్ దయాకర్ రెడ్డి మురళి చింత జగన్ గుర్రాల యాదగిరి ఎల్కపల్లి మహిపాల్ మంద స్వామి బ్యాగారి కృష్ణ గోప రాములు మంద నాగరాజు మంద లక్ష్మినార్సిములు పుట్లగారి నగేష్ మంద మహేష్, కోమిరే స్వామి కలుబండి ఎల్లం ఉరెల్లి రాజమల్లు, ఉడుత దుబ్బారాజి మొర చెంద్రము, జ్ఞాన్ కుమార్ ఇతరులు ఉన్నారు.



# భూసేకరణ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్....**

మల్లన్నసాగర్ జలాశయం నుండి హైద్రాబాద్ కు త్రాగునీరు అవసరాల కోసం కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలోని పంప్ హౌస్ పక్కన 50 ఎకరాల భూసేకరణ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి మంగళవారం పరిశీలించారు.భూసేకరణ చేసిన ప్రాంతాన్ని చదును చేసి హద్దులు నిర్ణయించాలని అధికారులకు సూచించారు.ప్రాజెక్టుకు కావలసిన స్థలాన్ని మ్యాపింగ్ రూపొందించాలని ఇంజనీర్లకు తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీవో చంద్రకళ, తహసిల్దార్ సుజాత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# కౌడిపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం లైబ్రేరియన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సాహితి పోటీలు నిర్వహించారు. పుస్తక పఠనం, వ్యాసరచన, ప్రశ్నల పోటీలు నిర్వహించగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. అనంతరం లైబ్రేరియన్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం, వ్యాసరచన, ప్రశ్నల పోటీలు వంటి కార్యక్రమాలలో పాల్గొంటే వారిలో మంచి విజ్ఞానం, వాక్చాతుర్యం, జ్ఞాపకశక్తి, సృజనాత్మక సామర్థ్యాలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# సైడ్ డ్రైనేజీ నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం

## సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు డిమాండ్




**చేర్యాల మేజర్ న్యూస్ ...**

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో గత రెండు సంవత్సరాల నుంచి జరుగుతున్న జాతీయ రహదారి రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైనేజీ పనుల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ మరియు విద్యుత్ శాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు డిమాండ్ చేశారు. పట్టణంలో జాతీయ రహదారి నిర్మాణం కొరకు ఎన్నో సర్వేలు నిర్వహించి రోడ్డు వెడల్పు విస్తరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దానిలో భాగంగా రోడ్డు కిరువైపులా సైడ్ డ్రైనేజీ పనులు చేస్తూ ఉండగా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలలో నిర్మాణ పనులు చేయకుండా నిలిపివేయడం జరిగింది. ఆరవ వార్డు పరిధిలోని మెయిన్ రోడ్డు నుంచి భవాని నగర్ కాలనీ వెళ్లే ప్రధాన దారిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టకుండా వదిలివేసిన స్థలంలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం ఉన్నది. ఈ విద్యుత్ స్తంభం మురికి కాలువలో ఉండటం చేత స్తంభం చుట్టూ ఉన్న మట్టి కొట్టుకొని పోతున్నది. కాలనీకి వెళ్లడానికి ప్రధాన మార్గం ఇదే ఉండడం చేత నిత్యం కార్లు బైకులు వెల్లుతున్న క్రమంలో ఎన్నో ప్రమాదాలకు గురి కావడం జరిగింది. ఇది పూర్తిగా అధికారుల వైఫల్యంగానే భావించాల్సి ఉంటుంది. చేర్యాల పట్టణంలో దాదాపు 90 శాతం పైచీలకు డ్రైనేజీ పనులు పూర్తి అయినప్పటికీ దళితులు బహుజనులు ఎక్కువగా నివసిస్తున్న భవాని నగర్ కాలనీ ప్రధాన మార్గంలో డ్రైనేజీ కట్టకుండా వదిలివేసినారు. మురికి కాలువలో 11కెవి విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలిపోతుందోనని అక్కడ నివసిస్తున్న మరియు దారిన వెళ్లే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా మధ్యలో వదిలేసిన డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని, లేకపోతే కాలనీవాసులతో అధికారుల ఆఫీసులు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం ఆరుగురికి తీవ్ర గాయాలు

## క్షతగాత్రులను గాంధీ ఆసుపత్రికి తరలింపు



**చేర్యాల:-**

గ్యాస్ సిలిండర్ పేలి కుటుంబ సభ్యుల ఆరుగురికి తీవ్ర గాయాలై ఇల్లు దగ్ధమైన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ టీ పెట్టేందుకు గ్యాస్ ముట్టించగా సిలిండర్ లీకై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఇంట్లో ఉన్న భాస్కర్ తో సహా తండ్రి అయ్యల్లం, భార్య కావ్య, కుమార్తెలు ప్రణవి, కృతిక, హర్షిని లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఇల్లు దగ్ధమైంది. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇల్లుతో పాటు విలువైన వస్తువులు, సామాగ్రిలు, డబ్బులు మంటల్లో బూడిదపాలై సుమారు రూ.20 లక్షల నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేర్యాల సీఐ లక్కేపురం శ్రీను, ఎస్ఐ వేముల నవీన్ చేరుకొని ఇల్లును పరిశీలించారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని, చేర్యాలలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన బి.ఆర్.యస్ నాయకులు

**దుబ్బాక మేజర్ న్యూస్:..**



దుబ్బాక మునిసిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డ్ లో బాధిత కుటుంబానికి మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను ఈ మంగళ వారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చెల్లాపూర్ తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి సూచన మేరకు దాసరి మంజుల రాములు యాదవ్ కు మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను బి ఆర్ యస్ నాయకులు గొనెపల్లి సంజీవరెడ్డి అదజేశారు. వాటితో పటు బి ఆర్ యస్ పార్టీ రెండవ వార్డ్ అధ్యక్షులు దుబ్బాక రవి ఉప అధ్యక్షులు సాల్కం బాలకిషన్ డా.నాగభూషణం దవ రవి బయ్యా రాజు సాల్కం ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# పారిశ్రామికవాడలో ఘన వ్యర్థాల పారబోత పై పిసిబి విచారణ



## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం పారిశ్రామిక వాడలోని బహిరంగ ప్రదేశాల్లో ఘన వ్యర్థాల డ్రమ్ములు పారబోత పేరిట ఈనెల 16వ తేదీ ఆదివారం రోజున నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన కథనానికి పిసిబి అధికారులు స్పందించారు. పారిశ్రామిక వాడలోని హేమర్ పరిశ్రమ యజమాన్యం వ్యర్థాల డ్రమ్ములను బహిరంగ ప్రదేశాల్లో పారబోయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న పిసిబి అధికారి కుమార్ పాటక్ ఆదేశాల మేరకు మంగళవారం ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ రవీందర్ వ్యర్థాలు పారబోసిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రజారోగ్యంతో పాటు పర్యావరణానికి హాని కలిగించే విధంగా యదేచ్ఛగా రసాయన వ్యర్థాల డ్రమ్ములు పారబోయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమించిన పరిశ్రమ పై వ్యర్థాల శాంపిల్స్ సేకరించి రిపోర్టులను ఉన్నతాధికారుల కు అందించి తగు విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి .



**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల : చేర్యాల మండలంలోని కాశే గుడిసెల గ్రామానికి చెందిన షేక్ మదర్ (32) కుటుంబం జీవనం కోసం 10 సంవత్సరాల క్రితం దుబాయి కి వెళ్లి అక్కడే కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల దుబాయి లోనే ఓ అస్పత్రి లో గుండె శాస్త్ర చికిత్స వైద్యం తీసుకున్న అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మదర్ శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి ద్వారా విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు , మదర్ కుటుంబ సభ్యులను ఫోనులో పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని ఇవ్వడంతో పాటు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మదర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ షేక్ సమీర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

**దుబ్బాక మేజర్ న్యూస్:..**

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వపూర్ లో తౌర్నాల మల్లారెడ్డి కి 14,000/-రూపాయలను పిట్ల లక్ష్మి, 12,500/-రూపాయలను అందజేయడం జరిగిందజేసిన. కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది నిరుపేదల ఆరోగ్యాలకు సీ ఎం ఆర్ ఎఫ్ పథకం భరోసా కల్పిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ మున్సిపల్ జనరల్ సెక్రటరీ గోరంట్ల రాంరెడ్డి చిట్టిపాక పోచయ్య మద్దుల రంజిత్ రెడ్డి గుమ్మడిదల నర్సింలు పూర్మ శ్రీనివాస్ రెడ్డి చిట్టిపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్కు గేదెల దుర్మరణం...

## విద్యుత్ ప్రమాదం బారిన మూడు గేదెలు మృత్యువాత...

## నాలుగు లక్షల 50 వేల విలువగల గేదెలు మృతితో రైతు కన్నీటి ఘోష...



పటాన్ చేరు మేజర్ న్యూస్

పటాన్ చేరు మండల పరిధిలోని చిన్న కంచర్ల గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి పాడి గేదెలు మృతి చెందాయి. మొగులపల్లి లక్ష్మీనారాయణ అనే రైతు కు చెందిన గేదల మృతితో పశు పాలక కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటుంది. ఘటన జరిగిన ప్రాంతంలో విద్యుత్ తీగలు తెగిపోయి కింద పడడంతో గేదెలు మృత్యువాత పడ్డాయని రైతు లబోదిబోమంటూ గుండెలు పగులేలా రోదిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం గేదెల యాజమానికి నష్టపరిహారం అందించాలని స్థానికులు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. రైతు లక్ష్మీనారాయణ వివరణ కోరగా... గేదలను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నాం. ఒక్కొక్క గేదే 1,50,000 పెట్టి కొనుక్కోవడం జరిగింది. సుమారుగా నాలుగు లక్షల 50 వేలు పెట్టి గేదెలను కొనుక్కొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాను అని తెలిపారు.సోమవారం మధ్యాహ్నం సమయంలో పొలం పక్కన గేదెలు పడి ఉండడంతో ఏమైందో అని అక్కడికి వెళ్లి చూడగా గేదెలు మూడు మృత్యువాత పడడంతో ఒక్కసారిగా గుండెలు బాదుకుంటూ దుఃఖ సాగరంలో మునిగిపోయాను. కరెంటు తీగలు తెగిపోయి కింద పడడంతో నా గేదలు మృత్యువాత పడ్డాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.కరెంటు అధికారుల నిర్లక్ష్యం తోనే నా గేదలు చనిపోవడం జరిగిందని ఆయన తెలిపారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని అందజేయాలని వేడుకుంటున్నాను అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కరెంటు అధికారులను వేడుకుంటున్నానని ఆయన తెలిపారు.

# ఆసానికుంట సమీపంలో స్టీల్ ఘన వ్యర్థాల పారబోత

జిన్నారం మేజర్ న్యూస్:



బొల్లారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఓ పరిశ్రమ యజమాన్యం స్టీల్ ఘన వ్యర్థాలను యదేచ్ఛగా పరిశ్రమ నుంచి బయటకు పారబోశారు. దీంతో స్టీల్ వ్యర్థాలు సమీపంలోని ఆసానికుంటలోకి చేరుతూ కాలుష్యానికి కారణభూతంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పి సి బి అధికారుల నిగా ఉన్నా కూడా పరిశ్రమల యాజమాన్యాలు ఇటువంటి చర్యలకు పాల్పడడం ప్రశ్నార్థకంగా మారుతుందని, ఇలా పరిశ్రమలు సృష్టిస్తున్న కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఇష్టం వచ్చినట్లుగా రెచ్చిపోతున్న యాజమాన్యాల తీరును కట్టడి చేయాల్సిన బాధ్యత పిసిబి అధికారులపై ఉందని స్థానికులు కోరుతున్నారు.

# క్రమశిక్షణతో ఉండి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:




విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని గుర్రాల గోంది జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు మొలుగు బాలరాజు అన్నారు. మంగళవారం గుర్రాలగోంది జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ హెడ్మాస్టర్ గా వ్యవహరించిన నితీష్ మాట్లాడుతూ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించడం చాలా కష్టమని, తాను ప్రాక్టికల్ గా తెలుసుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి చాత్రోపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం శోభారాణి ,రాజనర్సు, వీర భాస్కర్, సుధాకర్, చంద్రశేఖర్, యాదగిరి, అంజయ్య, రజిత, రియాజ్ ,సి ఆర్ పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలపై అధికారుల అవగాహన

మద్దూర్/దూళ్మిట్ట మేజర్ న్యూస్...




దూళ్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మండల ఎంపీడీవో వీర రాజు, హౌసింగ్ పిడి, లు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులలో జరుగుతున్న సాంకేతిక సమస్యలపై అధికారుల దృష్టికి లబ్ధిదారులు తీసుకెళ్లారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, హౌసింగ్ పిడి, లు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాధవ్ జాదవ్, హౌసింగ్ ఏఈ చిన్ను సహాని, పంచాయతీ కార్యదర్శి అనిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆరే సాయిలు, సిరిమల్లె శ్రీనివాస్, గ్రామస్తులు ఇంద్రమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనపై పోరాడుదాం

జిన్నారం మేజర్ న్యూస్:

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఆధ్వర్యంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై చేపడుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలు రవాణా అమ్మకాలు కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని అధికారులకు అందించి డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శులు నవీన్ కుమార్, సిబ్బంది రామకృష్ణ ,శ్రీనివాస్, వరప్రసాద్, పిఈటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన పై మున్సిపల్ అధికారుల ప్రతిజ్ఞ

జిన్నారం మేజర్ న్యూస్:

జిన్నారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించే దిశగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ సిహెచ్.తిరుపతి ఆధ్వర్యంలో కార్యదర్శులు మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల సొసైటీకి కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందిస్తూ వాటి నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునికి పితృయోగం

చేర్యాల మేజర్ న్యూస్ ....

చేర్యాల మండలంలోని నాగపూరి గ్రామ పరిధిలోగల గండికుంట కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నమల్లు బాబు గారి తండ్రి చెన్నమల్లు రామయ్య (75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడు రామయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. కుటుంబీకులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామని కొమ్మురవి, మంజే మల్లేశం భరోసా కల్పించారు.అనంతరం అతిమయాత్రలో పాల్గొని రామయ్య కు తుది వీడ్కోలు పలికారు. వారి వెంట జిడాల సురేష్, సిరిమల్ల శ్రీనివాస్, దేవనబోయిన నరసింహులు, ఛాన్నమల్లు వెంకటేష్ , జీడాల నర్సిములు, దేవనబోయిన వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన మరియు నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన మరియు నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమము మంగళవారం నాడు నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా శిశు వికాలంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ ఆధ్వర్యంలోరవాణా పై జేఎన్టీయూ యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయముతో సంగారెడ్డి జిల్లా లో మాదక ద్రవ్యాల మహిళా శిశు సంక్షేమఅక్రమ రవాణా ను అరికట్టేందుకు మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థల మరియు విశ్వవిద్యాలయాలలో "యాంటి డ్రగ్ కమిటీలు" ఏర్పాటు చేసుకోవాలని ఏదేని అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా యంత్రాంగానికి తెలియపర్చాలని కోరారు. సంగారెడ్డి జిల్లా ను మాదక ద్రవ్య రహిత జిల్లా యే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. అదనపు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా ఉండాలనికల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వము "మిషన్ పరివర్తన" కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి యువతను ఉద్దేశించి కుమారిమాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము యందు ఎక్సైజ్ సీఐ జోగిపేట్ సాగర్ రెడ్డి,జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వనాథ్ రాజు దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేషం, నషాముక్తుభారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ మరియు మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఉద్యోగ మేళా

## నాలుగు కంపెనీలు పాల్గొననున్నట్టు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రకటన



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ%-%సేర్ప్ (ఇ.జి.యం.యం) ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి జ్యోతి తెలిపారు. ఈ మేరకు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో, తేది 20 నవంబర్ 2025 (గురువారం) ఉదయం 10 గంటలకు, పాత డిఆర్డిఏ కార్యాలయం, బైపాస్ రోడ్, సంగారెడ్డి వద్ద మేళా జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగ మేళాలో మొత్తం నలుగురు ప్రైవేటు కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నాయని వివరించారు. జెపోటో , బ్లింకిట్, జి4ఎస్,డిమార్ట్ కంపెనీలు మొత్తం 290 ఖాళీలకు ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. జీప్ట్ కంపెనీలో పిక్కర్ %డ% ప్యాకర్ పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు 18 30 సంవత్సరాల మధ్య వయస్సుతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీస వేతనం రూ 14,229 నుండి రూ 15,000 వరకు ఉంటుందని పేర్కొన్నారు. బ్లింకిట్ సంస్థలో డెలివరీ రైడర్ పోస్టులకు 50 ఖాళీలు ఉంటాయని, కనీస వేతనం రూ 10,000 గా నిర్ణయించబడిందని తెలిపారు. పటాన్‌చెరులో పనిచేయనున్న జి4ఎస్ సంస్థలో సెక్యూరిటీ గార్డ్స్ నియామకానికి 40 పోస్టులు ఖాళీగా ఉండగా, 10వ తరగతి పాస్ అయిన 18 35 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని జిల్లా సంస్థ వెల్లడించింది. అదే విధంగా డి మార్ట్ సంస్థలో పిక్కర్ ప్యాకర్ ,, ప్రమోటర్స్ పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి లేదా అంతకంటే పై అర్హత కలిగిన 18 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అనుభవ ధృవపత్రాలు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ప్ అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు , జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది ఏజాజ్ అహ్మద్ - 9966464500 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.



# మాజీ ఎంపీ బీబీ పాటిల్ కి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మండల అధ్యక్షుడు.

**న్యాల్కల్ మేజర్ న్యూస్:-**



తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు బిజెపి రాష్ట్ర నాయకులు బీబీ పాటిల్ కి న్యాల్కల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ హైదరాబాద్ లో వారి నివాసం లో మంగళవారం నాడు కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. క్రీడాలపై బీబీ పాటిల్ కి మంచి అవగాహన ఉండి క్రికెట్ రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రికెట్ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో మంచి దిట్టగా పేరు ఉండడంతో వారిపై నమ్మకంతో ఈ యొక్క పదవిని అప్పజెప్పిందన్నారు. వారికి నియమించిన పదవీకాలం విజయవంతంగా పూర్తి చేయాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్టు తెలియజేశారు.

# అంతారం పాండురంగ విట్టలేశ్వర ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని అంతారం జీవన్ముక్త పాండురంగ వితలేశ్వర ఆలయ జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే ఆయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, మాజీ ఎంపీపీ శైలజ శివశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్, మండల యూత్ అధ్యక్షుడు ఆనంద్, మాజీ సర్పంచులు శంకర్, రమేష్, శ్రీనివాస్, సిద్ధన్న పాటిల్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు పరశురాం గౌడ్, నాయకులు కుదుబోదిన్, విట్టల్, బండారి పాండు, భాస్కర్, నవీన్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి పరామర్శ

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీకి చెందిన లింగం (26), రవి (30) నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొట్టడంతో కాళ్లు ఫ్రాక్చర్ అయ్యాయి. బాధితులిద్దరూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం మూడు లక్షల రూపాయలు ఖర్చు అవుతుండడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి గాయపడ్డ యువకులిద్దరిని పరామర్శించారు. కృంగిపోవద్దని భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ద్వారా సీఎం సహాయ నిధి మంజూరయ్యేలా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ళను సందర్శించిన అధికారులు



**కొండపాక మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలోని గడిల బాలవ ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడంతో ఎంపీడీవో వెంకటేశ్వర్లు తాసిల్దార్ మల్లికార్జున్రెడ్డి తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో బహు బలహీన వర్గాల ప్రజలందరికీ రాష్ట్ర ప్రభుత్వము ఇందిర మహిళలు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర వహించారన్నారు గ్రామాల్లోని పేదలు ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న కల నెరవేరే విధంగా పిల్లలు మంజూరు చేయడంలో అధికారుల పర్యవేక్షణతో నిర్మాణాలు తొందరగా పూర్తి చేసుకోవడం అభినందించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు ఇప్పటికీ మండలంలో అనేక గ్రామాల్లో మొదటి దశలో వచ్చిన ఇందిరమ్మ ఇళ్లలో పూర్తి దశకు చేరాయని వార్తలు తెలిపారు పూర్తి అయిన ప్రతి ఇంటి లబ్ధిదారులకు బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు ఇల్లు వచ్చిన ప్రతి ఒక్కరు సంతోష వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారని వారు తెలిపారు పార్టీలకతీతంగా పేదల సంక్షేమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీయమని మండల పార్టీ అధ్యక్షులు లింగారావు పేర్కొన్నారు పూర్తి అయినను పరిశీలించిన తర్వాతే నబ్ధిదారుల కళ్ళలో ఆనందం కలిగిస్తుందని వారన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినవే కాకుండా పూర్తిస్థాయిలో అర్హులకు అందే విధంగా ప్రయత్నం చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల నాయకులు పంబాల సురేందర్ డైరెక్టర్ రాజు శ్రీకాంత్ గ్రామస్తులు లబ్ధిదారులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# రోడ్లపై ధాన్యం ఆరబోయద్దు...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



మండలంలో రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన మిన్ పూర్, యూసుఫ్ పేట, కొత్తపల్లి గ్రామాల శివార్లలో రోడ్డుపై ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ధాన్యం కుప్పల పక్కన రాళ్లు, కర్రలు పెడుతున్నారని రాత్రివేళ అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.ప్రజల ప్రయోజనార్థం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.రైతులు సహకరించాలని సూచించారు.పలువురికి నోటీసీలు జారీ చేశారు.ఏఎస్సై దేవీదాస్, పోలీసు కానిస్టేబుళ్లు ప్రవీణ్, తదితరులున్నారు.

# రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు కౌడిపల్లి గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి ఎంపిక




**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**


సంగారెడ్డి జిల్లా నిజాంపేటలో సోమవారం నిర్వహించిన ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పోటీలలో కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలల ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జాదవ్ పాండు జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలో 60 కేజీల విభాగంలో తలపడి ప్రథమ స్థాన సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం కౌడిపల్లి లోని కళాశాలలో ప్రిన్సిపల్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం జాదవ్ పాండును అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఆటలలో మంచి ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయికి దూసుకుపోతుండడం ఆనందంగా ఉందన్నారు. గతంలో సైతం షార్ట్ పుట్ లో అండర్ 17 విభాగంలో ఇంటర్ విద్యార్థి నరేందర్ నాయక్ రాష్ట్రస్థాయిలో తలపడి రెండవ స్థానం సాధించగా, లాంగ్ జంప్ అండర్ 14 విభాగంలో పదవ తరగతి విద్యార్థి సిద్ధార్థ రాష్ట్రస్థాయిలో ఇప్పుడు రెజ్లింగ్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన జాదవ్ పాండు రాష్ట్రస్థాయిలో సైతం విజయం సాధిస్తాడని ఆశాభవంతో ఉన్నామన్నారు. అనంతరం ఆటలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పీఈటి ఆంజనేయులు, పిడి రామకృష్ణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజానికై ప్రతిజ్ఞ

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేటలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజానికి తీవ్ర హాని కలగడంతో పాటు ఆర్థికపరంగా కుటుంబాలని విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఎక్కువగా 15 నుండి 25 సంవత్సరాల యువకులు డ్రగ్స్ బారిన పడుతుండడంతో చదువుపై ఏకాగ్రతను కోల్పోయి బానిసలవుతున్నారన్నారు. డ్రగ్స్ వినియోగం దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుండడంతో ప్రభుత్వాలు డ్రగ్స్ నిర్మూలన దిశగా తీవ్ర కృషి చేస్తున్నాయన్నారు. విద్యార్థి దశ నుండి ఇటువంటి విషయాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా వారిని చెడు వ్యసనాలకు దూరంగా ఉంచొచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు అంగన్వాడీలు జమున, దేవలక్ష్మి, ఆశా వర్కర్లు పద్మ, అనిత, నాగలక్ష్మి, ఎం పద్మ లు పాల్గొన్నారు.



# ఏసీబీకి చిక్కిన టేక్మాల్ ఎస్సై రాజేష్

**సూర్య టేక్మాల్ మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చెబుతూనే వస్తుంది లంచాలు తీసుకోవద్దు తీసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి అయినా కూడా ఈ మాత్రం భయం అనేది లేకుండా విచ్చలవిడిగా మామూలు సన్నకారి రైతుల నుండి విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తూ చిక్కిన టేక్మాల్ ఎస్సై రాజేష్ ఓ రైతు నుండి హార్వెస్టర్ బ్యాటరీ దొంగతనం కేసులో 40 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు ఈ నెల 13 తేదీ నాడు బాధితులు ఏసీబీ అధికారులకు కంప్లీట్ ఇచ్చాడు విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు జిల్లా డీజీపీ సుదర్శన్ వారి సిబ్బందితో టేక్మాల్ పీఎస్ లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రాజేష్ ను తప్పించుకునగా వెంబడించి చకచక్కంగా పట్టుకొని విచారణ జరిపారు రాజేష్ లంచం తీసుకున్నట్టు ఒప్పుకున్నట్లు మెదక్ జిల్లా ఏసీబీ అధికారి సుదర్శన్ పత్రిక సమావేశం లో తెలిపారు రాజేష్ నిర్వహణపై ఏసీబీకి దొరికిన ఎస్సై రాజేష్ విషయం తెలుసుకున్న స్థానికులు పోలీస్ స్టేషన్ ఎదుట తపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు ఇలాంటి అధికారులను పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా ఉన్నవారిని ఇలానే చేయాలని స్థానికులు టపాకాయలు కాల్చారు

## మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండండి

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మాదకాద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు.మంగళవారం పాపన్నపేటప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలకు సంబంధించిన విషయాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, మాదకద్రవ్యాల పైన ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను, కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఏఎస్ఐ దేవిదాస్ క కానిస్టేబుళ్లు ప్రవీణ్ కుమార్ ,శివ కుమార్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే






**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఇ తక్షిల పాఠశాలలో మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గ చరిత్రలోనే ఎప్పుడూ నిర్వహించనీ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లా విద్యాధికారుల సాహకారంతో ఖేడ్ లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించిగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించలని మా ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు ఇంకా ఎక్కువ విషయాలు తెలుసుకోనీ ఇంకా ఎక్కువగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని దీనికి గాను మా నియోజకవర్గంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కి జిల్లా విద్యా అధికారులకు మరియు ముఖ్యంగా మా ప్రాంత ఎంఈఓ లు ఉపాధ్యాయులకు మా ఖేడ్ నియోజకవర్గ ప్రజల తరఫున విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ మండలకు సంబంధించిన ఎంఈఓ లు మరియు ఉపాధ్యాలు విద్యార్థులు, ముక్య నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# గ్రంథాలయంలో చిత్రలేఖనం,పోస్టర్ తయారి మరియు గ్రంథాలయ స్లోగన్స్ పై పోటీ నిర్వహణ"



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు .అంజయ్య మరియు కార్యదర్శి .సి.వసుంధర అధ్వర్యంలో నేడు "గ్రంథాలయంలో ఉపన్యాసం, చిత్రలేఖనం,పోస్టర్ తయారి మరియు గ్రంథాలయ స్లొగన్స్" వంటి అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలల నుండి హాజరైన విద్యార్థులు పైన పేర్కొన్న అన్ని అంశాలలో మాధ్యమాల వారిగా వారి నైపుణ్య సామర్థ్యాల ఆధారంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను న్యాయనిర్ణేతలైన ఉపాధ్యాయులచేత విజేతలను నిర్దేశించడం జరిగింది. పిల్లలు వారి ప్రతిభను చాలా చక్కగా ప్రదర్శించారు. విజేతలైన బాలబాలికలకు ముగింపు రోజు బహుమతి ప్రధానం చేయడం జరుగును. వారోత్సవాలలో భాగంగా రేపు మహిళ దినోత్సవం సందర్భంగా ఉదయం 11 గంటలకు ముగ్గుల పోటీ, మెహింది ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని గ్రంథాలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ యస్.వంశీకృష్ణ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు గ్రంథాలయ సిబ్బంది హాజరయ్యారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో ఇరుకోడు మోడల్ స్కూల్ విద్యార్థి సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీలలో రాష్ట్రం లోని 33 జిల్లాల విద్యార్థులు పాల్గొనగా, ఇరుకోడ్ మోడల్ స్కూల్ టెన్త్ స్టూడెంట్ యస్.రాంచరణ్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ తో పాటు, ప్రశంసా పత్రం అందుకుని జాతీయ స్థాయిలో త్రిపుర రాష్ట్రంలో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవిందర్ గౌడ్, పి.డి మంజుల, టీచర్ లు రాంచరణ్ ని అభినందించారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్ర సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశ సమైక్యతను చాటుతూ పంజాబీ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేషధారణ చేసి నృత్యాలతో అందరినీ అలరించారు. అనంతరం మద్యపాన నిషేధంపై ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ వెంకటయ్య చేతులమీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని ప్రిన్సిపాల్ వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మరియంపూర్ వీరభద్రేశ్వర ఆలయంలో రుద్రాభిషేకం

**న్యాల్కల్, మేజర్ న్యూస్ :**

ఈనెల 20వ తేదీన కార్తిక అమావాస్య సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మరియాంపూర్ గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర దేవాలయంలో రుద్రాభిషేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయానికి వచ్చే భక్తులకు బీదర్ కు చెందిన జలాదే శారద బుక్ స్టాల్ యజమాని శివలింగప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాలు గత పదిహేళ్లుగా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ రుద్రాభి షేక కార్యక్రమంలో ముఖ్యఅతిథి పంచవటి పుణ్యక్షేత్రం పీఠాధిపతి కాశీనాథ్ బాబా, గణేష్ మహారాజ్, బోరంచ మల్లయ్య స్వామి తదితరులు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ,

# అందే శ్రీ స్మృతికి నివాళి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రజా కవి, తెలంగాణ గేయ రచయిత అందే శ్రీ స్మరణార్థం ఈ నెల 19వ తేదీన సంగారెడ్డి బాలుర జూనియర్ కళాశాలలో సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత, చరిత్రకారుడు, పరిశోధకుడు సంగిశెట్టి శ్రీనివాస్ హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ నాయకులు చింతల సాయి కుమార్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

